క్లుప్తంగా

విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాల వితరణ



బాల్కొండ : మండలం కిసాన్‌నగర్‌లోని నచికేత ఆవాసా విద్యార్థులకు శ్రీరామ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బ్యాగులు, పుస్తకాలు, భజన సామగ్రి అందించారు. విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు శ్రీనివాస్ చారి, కోశాధికారి రాంమోహన్, సభ్యులు సంతోష్‌కుమార్, రాజశేఖర్, రాము, వేణు, నల్ల నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

సుబ్బారావు సంస్మరణ సభ

నందిపేట్ (ఆర్మూర్): మండల కేంద్రంలో అరుణోదయ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి సుబ్బారావు సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులు గంగాధర్, నాయకులు సాయి రెడ్డి పోసాని లక్ష్మి ముత్తయ్య పాల్గొన్నారు

చలో కరీంనగర్‌ను విజయవంతం చేయాలి

బోధన్‌టౌన్(బోధన్): టీఎస్ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో తలపెట్టిన రాష్ట్ర సదస్సుకు పట్టణ, మండల, జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర బాధ్యులు హాజరై విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు విద్యాసాగర్ పిలుపు నిచ్చారు. సోమవారం పట్టణంలోని టీఎస్ ఎమ్మార్పీఎస్ కార్యలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు లింగయ్య, నాయకులు నాగయ్య, రవీందర్, నాగురావు, సుధాకర్, చంద్రశేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



వర్ని : మండలంలోని కోటయ్య క్యాంపులో శ్రీ సాయిరామ మందిరంలో సోమవారం సీసీ లైనింగ్ పనులను ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటరావు ప్రారంభించారు. రూ.16 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఆలయంలో భక్తుల సౌకర్యార్థం షెడ్డు, భోజనశాల, సీసీ రోడ్డు పనులను చేపట్టనున్నారు. ఆలయ అభివద్ధి కోసం స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి రూ.10 లక్షలు ఇవ్వగా మరో రూ. 6 లక్షలను ఆలయ కమిటీ సమకూర్చినట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు గోడితి వెంకటరావు త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ



ఆర్మూర్‌టౌన్ : ఆర్మూర్‌లోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఇంపాక్ట్ సంస్థ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు నీరడి దత్తాద్రి విద్యార్థులకు గోల్ సెట్టింగ్, టైమ్ మేనేజ్‌మెంట్, సక్సెస్ ఫార్ములపై శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయున్ని పాఠశాల హెచ్ఎం కవిత, ఉపాధ్యాయులు అభినందించారు.

షటిల్ అసోసియేషన్ కార్యవర్గం



బాల్కొండ : ముప్కాల్ మండల కేంద్ర షటిల్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, అధ్యక్షుడిగా జక్కుల ప్రవీణ్, ఉపాధ్యక్షుడిగా వంశీ, కార్యదర్శిగా గంగుల నవీన్, సహాయ కార్యదర్శిగా హన్మాండ్లు, కోశాధికారిగా వెంకటరఘు, కార్యవర్గ సభ్యులుగా చిల్క వినోద్, ఓజా గంగాధర్‌లను ఎన్నుకున్నారు.

108 అంబులెన్స్‌లో ప్రసవం

బాల్కొండ : ముప్కాల్ మండలం నల్లూర్ గ్రామానికి చెందిన రేకుల అంజలి సోమవారం 108లో ప్రసవించింది. అంజలికి పురిటి నొప్పులు ప్రారంభం కావడంతో కుటుంబ సభ్యులు 108లో ఆస్పత్రికి తీసుకెళ్తుండగా కిసాన్‌నగర్ వద్ద ప్రసవం జరిగిందని ఈఎంటీ శ్రీకాంత్ తెలిపారు. పైలట్ డ్రైవర్ ఆసిఫ్ ఉన్నారు.

కళారూపాల ద్వారా చైతన్యం

బోధన్ : అణగారిన వర్గాలకు జరుగుతున్న అన్యాయాలపై గళమెత్తిన ప్రజానాట్య మండలి వ్యవస్థాపకులు సఫ్దార్ హష్మి అమరుడని ఆ మండలి జిల్లా కార్యదర్శి సిర్ప లింగం అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని రాకాసీపేట్‌లో సఫ్దార్ వర్ధంతిని నిర్వహించారు.

వైభవంగా వైకుంఠ ఏకాదశి

- కిటకిటలాడిన ఆలయాలు
- పల్లకీసేవ, అన్నదానాలు

పెర్కిట్(ఆర్మూర్) : వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆర్మూర్ మండలంలోని వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మండలంలోని మామిడిపల్లి, ఇస్సాపల్లి, పెర్కిట్, మంథని గ్రామాల్లో ఉన్న వెంకటేశ్వర, రామాలయాల్లో ఈ సందర్భంగా ఉత్తర ద్వారం దర్శనం ఏర్పాటు చేశారు. ఉదయం నుంచే భక్తులు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నవీపేటలో..

నవీపేట : వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఆలయంలో సోమవారం భక్తులు విశేష పూజలు చేశారు. పేరుగాంచిన పురాతన ఆలయాన్ని పూలతో అందంగా అలంకరించారు. చుట్టు పక్కల గ్రామాల భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

బాల్కొండలో..

బాల్కొండ : బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలోని గ్రామాల్లో వైష్ణవ ఆలయాల్లో సోమవారం వైకుంఠ ఏకాదశిని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ఉత్తర ద్వారా ప్రవేశాలను ఏర్పాటు చేశారు. కోదండ రామాలయాల్లో, వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముప్కాల్ మండలం రెంజర్ల కోదండరామాలయంలో వేసిన సీతా రాముల ముగ్గు భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమాల్లో వీడీసీ, ఆలయ కమిటీల సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అపురూప ఆలయంలో..

మాక్లూర్ : వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని సోమవారం మండలంలోని అడవి మామిడిపల్లి శివారు గుత్ప చౌరస్తా వద్ద ఉన్న అపురూప వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ట్రస్ట్ చైర్మన్ అమృతలత ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు జరుగగా శివారు గ్రామాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో జాతర జరిగింది. అర్చకులు, వేద బ్రహ్మణుల మంత్రోచ్చరణలతో ఆలయం మారుమోగిపోయింది. అన్నదానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అమృతలత, సురేందర్‌రెడ్డి, ప్రభ, సర్పంచ్ చింత మల్లారెడ్డి, గంగోనే సంతోష్ భక్తులు పాల్గొన్నారు.



సిద్దుల గుట్టపై స్వామి వారి పల్లకీసేవలో పాల్గొన్న భక్తులు

బోధన్ పట్టణంలో..

బోధన్‌టౌన్(బోధన్) : వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని వెంకటేశ్వర ఆలయం, ఏకచక్రేశ్వర ఆలయం, సాయిబాబా, శ్రీనివాస క్యాంప్ కార్యాలయంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. పట్టణంలోని వెంకటేశ్వర ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయంలో ఉదయం 5 గంటలకు ఉత్తర ద్వార దర్శనం, సుప్రభాతసేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 9 గంటలకు లక్ష్మీనారాయణస్వామి హోమం నిర్వహించారు. రాత్రి స్వామివారి పల్లకీ సేవ, రాత్రి అన్నదానం నిర్వహించారు.

నవనాథ సిద్ధేశ్వర ఆలయంలో..

ఆర్మూర్‌టౌన్ : పట్టణంలోని నవనాథ సిద్ధేశ్వర ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారి ఉత్సవ విగ్రహంతో పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

రుద్రూర్‌లో..

రుద్రూర్: ముక్కోటి ఏకాదశి పురస్కారించుకుని మోస్రా, చందూర్, రుద్రూర్ మండలాల్లోని ఆలయాల్లో భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేశారు. మోస్రా మండల కేంద్రంలోని శ్రీ సీతా రామ చంద్ర స్వామి ఆలయం, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. మోస్రా ఎంపీపీ పిట్ల ఉమా శ్రీరాములు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చందూర్ మండల కేంద్రంలోని రామాలయంలో రామ చంద్ర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. రుద్రూర్ మండల కేంద్రంలో రాజరాజేశ్వర స్వామి ఆలయం, శ్రీ వీరభద్ర స్వామి ఆలయం, శ్రీ పాండురంగ విఠలేశ్వర ఆలయంలో ముక్కోటి ఏకాదశి సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



మాక్లూర్‌లో పూజలందుకుంటున్న వెంకటేశ్వర స్వామి



రెంజర్ల రామాలయంలో సీతారాముల ముగ్గు



సంగంలోని వెంకటేశ్వర ఆలయంలో..



పెర్కిట్‌లోని శ్రీరామ సత్యనారాయణ ఆలయంలో..



ముప్కాల్ మండలం రెంజర్లలో ..



మామిడిపల్లిలో..



రుద్రూర్ రాజరాజేశ్వర ఆలయంలో..



చందూర్ రామాలయంలో అభిషేకం చేస్తున్న భక్తులు



మాక్లూర్ మండలంలోని అపురూప వెంకటేశ్వరాలయంలో భక్తులు



వేంపల్లిలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు

పౌష్టికాహారం సక్రమంగా అందించాలి

మోర్తాడ్ : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు సక్రమంగా పౌష్టికాహారం అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి సూచించారు. ఏర్గట్ల మండలం తొర్తిలో అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. కోడిగుడ్లు, భోజనం అందించే విషయమై పరిశీలించారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన ఆరోగ్య సూత్రాల గురించి వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రేమలత, లక్ష్మి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

వేల్పూర్ : మండలం అక్లూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని మండల ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గంగహంస సోమవారం తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న విహెచ్ఎన్‌డి కార్యక్రమాన్ని ఏ విధంగా నిర్వహిస్తున్నది పరిశీలించారు. అక్లూర్‌తో పాటు మండల గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను తెలుసుకున్నారు.



అంగన్‌వాడీని తనిఖీ చేస్తున్న సూపర్‌వైజర్

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

మోర్తాడ్ : పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు హైదరాబాద్‌లో సచివాలయం ముట్టడికి వెళ్లకుండా ఉండటానికి ఏర్గట్లలో కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు. డీసీసీ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సోమ దేవారెడ్డి, నాయకుడు రవిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

మాక్లూర్ : మండల కాంగ్రెస్ నాయకులైన సాయినేని వెంకటేశ్వర్‌రావు, మహేష్, కాలగడ్డ శ్రీకాంత్‌ను ముందస్తుగా పోలీసులు సోమవారం తెల్లవారుజామున అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ధర్నాకు పిలుపునిచ్చిన సందర్భంగా హైదరాబాద్‌కు వెళ్లకుండా నాయకులను కట్టడి చేశారు.

రెంజల్(బోధన్) : మండలంలోని పలువురు కాంగ్రెస్ నాయకులను సోమవారం ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై సాయన్న తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొబిన్‌ఖాన్, కిసాన్‌సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు సురేందర్‌గౌడ్ ఉన్నారు.

బోధన్‌టౌన్(బోధన్): హైదరాబాద్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో తలపెట్టిన ధర్నాకు వెళ్తున్న నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో పట్టణ అధ్యక్షులు పాషా మోయినొద్దీన్, నాయకులు దాము, విష్ణు, సాయిలు, జహీర్, తలారి నవీన్ తదితరులున్నారు.



ఏర్గట్ల పోలీసుల ఉన్న అదుపులో నాయకులు



మాక్లూర్ పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు



రెంజల్ పోలీసుల అదుపులో నాయకులు



బోధన్ పట్టణంలో..

అమ్మానాన్నలే కనిపించే దైవాలు

బోధన్ : అమ్మా నాన్నలే కనిపించే దైవాలని అమ్మా నాన్న చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వాసు బాబు (శ్రీనివాస్‌రావు)అన్నారు. ప్రతిఒక్కరూ తల్లి దండ్రులను ఆదరించాలని, సంరక్షణ బాధ్యతగా గుర్తించాలన్నారు. ట్రస్ట్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పట్టణ కేంద్రంలోని రాకాసీపేట్ ప్రాంతంలోని లక్ష్మినగర్ కాలనీలో అనాథ పిల్లల ఆశ్రమం ప్రాంగణంలో పట్టణ పేద వృద్ధులకు దుస్తుల పంపిణీ చేపట్టారు. వివిధ చోట్ల 200 మందివరకు వృద్ధులకు దుప్పట్లు, చీరలు, దోతులు, షర్టులు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ట్రస్ట్ ప్రతినిధులు రత్నవేణి, శ్యామల, సుబ్బారావు, బాల గంగాధర్, గిర్మారెడ్డి, జమీర్‌ఖాన్, సభ్యులు పాల్గొన్నారు.



వృద్ధులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

పాఠశాల ఆవరణలో తాగుబోతుల వీరంగం

కోటగిరి : మండలంలోని కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాల మందుబాబులకు అడ్డాగా మారింది. కొత్త సంవత్సరం సందర్భంగా మందుబాబులు స్థానికంగా ఉన్న స్కూల్లో మద్యం సేవించి అక్కడే బాటిళ్లను పాడేయడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడ్డారు. ప్రహరీ నిర్మాణంప్రారంభమైందని ఆ తర్వాత మందుబాబులు హంగామా నుంచి తమకు విముక్తి దొరుకుతుందని హెచ్ఎం ఆలూర్ సుభాష్ పేర్కొన్నారు.



రైతు బీమా ప్రొసీడింగ్‌లు అందజేత



బాల్కొండ : మెండోరా మండల కేంద్రానికి చెందిన మాకురి ముత్తెన్న, కొడిచర్లకు చెందిన నూకల నర్సి సాయన్న, కనగుర్తి చిన్న రాజన్న రైతులు వివిధ కారణాలతో మృతి చెందగా వారి నామినీలకు సోమవారం మండల కేంద్రంలో రూ. 5 లక్షల రైతు బీమా ప్రొసీడింగ్ కాపీలను జెడ్పీటీసీ తలారి గంగాధర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల కోఆర్డినేటర్ సాయిరెడ్డి, సహకార సంఘం చైర్మన్ మచ్చర్ల రాజారెడ్డి, ఏఈవో అలెఖ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణ



బోధన్ : తపస్– 2023 వార్షిక క్యాలెండర్‌ను సోమవారం సాయంత్రం ఆర్డీవో ఆఫీస్‌లో ఆర్డీవో రాజేశ్వర్ ఆవిష్కరించారు. ఆ సంఘం రాష్ట్ర ప్రతినిధి కె శంకర్, బోధన్ శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంజీవ్ కుమార్, కావల్ల సాయిలు, ప్రతినిధులు నగేశ్, రమాదేవి, వనిత, సాయాగౌడ్, లక్ష్మి ఉన్నారు.

పీఆర్‌టీయూ..

బోధన్ : పీఆర్‌టీయూ ముద్రించిన 2023 వార్షిక క్యాలెండర్‌ను సోమవారం పట్టణ కేంద్రంలోని ఆర్డీవో ఆఫీసు ఆవరణలో ఆర్డీవో రాజేశ్వర్ ఆవిష్కరించారు. యూనియన్ డివిజన్ ఇంచార్జి ఎంబెల్లి శంకర్, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కైరాన్, ధన్‌రాజ్, మండల కార్యదర్శి గంగాధర్ ఉన్నారు.

ఆన్‌లైన్ సేవలు ప్రారంభం



రుద్రూర్ : రుద్రూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం డిజిటల్ సేవలను సర్పంచ్ ఇందూర్ చంద్రశేఖర్ ప్రారంభించారు. తొలి ఆన్లైన్ డిజిటల్ సర్టిఫికెట్‌ను దరఖాస్తుదారునికి అందచేశారు. పంచాయతీ కార్యదర్శి బివిఠల్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ భాస్కర్, జీపీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యావనరుల కేంద్రంలో బోధనాభ్యసన సామగ్రి మేళా

కోటగిరి : కోటగిరి మండల విద్య వనరుల కేంద్రం ఆధ్వర్యంలో నేడు ఎఫ్.ఎల్.ఎన్ తొలిమెట్టు టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్ మేళా ఉందని కోటగిరి ఎంఈఓ నాగనాథ్ తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు కోటగిరి జడ్పీ హైస్కూల్‌లో ఉందన్నారు.

సంక్షిప్తం

ఎడపల్లి రైల్వేస్టేషన్‌ను తెరిపించాలి

ఎడపల్లి(బోధన్) : మూతపడిన రైల్వేస్టేషన్‌ను తెరిపించాలని కోరుతూ సోమవారం అఖిల భారత రైతు కూలీ సంఘం అధ్యక్షులు గుమ్ముల గంగాధర్ డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్‌కు ఆకుల శేఖర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అంతకు ముందు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. నాయకులు పాల్గొన్నారు.

పల్లె ప్రకృతి వనం, కంపోస్ట్ షెడ్ పరిశీలన

రుద్రూర్: మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనం, కంపోస్ట్ షెడ్‌ను సోమవారం మండల పంచాయతీ అధికారి సాయిలు పరిశీలించారు. గ్రామంలోని వ్యర్థాలను కంపోస్ట్ షెడ్‌లో వేసి ఎరువుగా తయారు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. గ్రామాల్లో ఉన్న కంపోస్ట్ షెడ్‌లో ఎరువు తయారు చేసి నర్సరీ, ప్రకృతి వనంకు వాడాలని ఎంపీవో సూచించారు.

అయ్యప్ప ఆలయంలో పడిపూజ

మోర్తాడ్ : మోర్తాడ్‌లో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయంలో సోమవారం పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయం నిర్మాణ దశలో ఉండగా ఈ ఆలయంలో తొందరలోనే విగ్రహా ప్రతిష్ఠాపన కార్యక్రమాలను నిర్వహిస్తామని అయ్యప్ప మాలాధరణ స్వాములు వెల్లడించారు.

15వరోజు కొనసాగిన న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు

బోధన్ : బోధన్ కేంద్రంగా ప్రత్యేక జిల్లా కోసం సాగుతున్న రిలే నిరాహార దీక్షలు, ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజల నుంచి మద్దతు వస్తోందని న్యాయవాదులు అన్నారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోధన్ జిల్లాసాధన లక్ష్యంతో స్థానిక కోర్టు ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 15వ రోజుకు చేరాయి. సీనియర్ న్యాయవాది అడ్లూరి శ్రీనివాస్ దీక్షలను ప్రారంభించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.గంగారెడ్డి, న్యాయవాదులు అర్జున్ రాందర్, శంకర్ దీక్షలో కూర్చున్నారు. నేడు అంబేడ్కర్ చౌరస్తాలో వంటావార్పు కార్యక్రమం నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు గంగారెడ్డి తెలిపారు.

బీటీ రోడ్డు పనులు ప్రారంభం



రెంజల్(బోధన్): మండలంలోని కళ్యాపూర్ చౌరస్తా నుండి బాగేపల్లి గ్రామం వరకు గల పంచాయతీ రాజ్ రోడ్డుకు నిధులు మంజూరు కావడంతో సోమవారం సర్పంచ్ పాముల సాయిలు ప్రారంభించారు. రెండున్నర కిలోమీటర్ల రోడ్డుకు ప్రభుత్వం రూ. 92.50 లక్షలు మంజూరైనట్లు సర్పంచ్ తెలిపారు. పీఆర్ డీఈ రాజయ్య పనులను పరిశీలించారు. కూనేపల్లి టీఆర్ఎస్ నాయకులు రోడ్డ లింగం, బాగేపల్లి మాజీ సర్పంచ్ సురేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

అదనపు గదులు ప్రారంభం

రెంజల్(బోధన్): మండలంలోని దూపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడి కింద నిర్మించిన అదనపు గదులను సోమవారం సర్పంచ్ సాయరెడ్డి, ఎంపీటీసీ మొగులాబాయి ప్రారంభించారు. మండల పరిషత్ నిధులతో మూడు అదనపు గదులను నిర్మించినట్లు సర్పంచ్ పేర్కొన్నారు.హైస్కూల్‌లో మన ఊరు మన బడి పనులను ప్రారంభిస్తామన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్థంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

ఎం. మధుసూధన్ (ACO) : 9951027699
నిజామాబాద్ అర్బన్ & రూరల్ రాంబాబు : 7997958181
ఆర్మూర్ శివ : 9848956776 & బాల్కొండ ప్రశాంత్ : 8919850800
బోధన్ వి. మల్లికార్జున (ACM) : 70955 23222
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899